ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్పల్లి, వేల్పూర్, కమ్మర్పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శనివారం 13 ఏప్రిల్ 2024 పేజీలు 8

## ఎడెచెగా మొరం అక్రమ రావణ

### చోద్యం చుస్తున్న ఆదికరులు



**బోధన్ ఎప్రెల్ 12(ప్రజా జ్యోతి )**
అక్రమ మొరం దందా బోధన్ మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు చేస్తుండటంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతుండడంతో విచ్చలవిడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. వెంచర్లల్లో రహదారుల నిర్మాణానికి స్థిరాస్తి వ్యాపారులకు మట్టి మొరం మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్,బీజేపి నాయకులు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 12**
మండలంలోని చిన్నాపూర్ గ్రామానికీ చెందిన పలువురు బీఆర్ఎస్,బీజేపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రోద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో గంగారెడ్డి,సుమన్,సంతోష్, సాయి కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో పని చేయాలని వినయ్ కుమార్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మాక్లూర్ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోళ్లలో దళారుల పాత్ర

**సకాలంలో సేకరించలేక పోతున్న ప్రభుత్వం**

**త్వరగా అమ్ముకునే యత్నాల్లో రైతులు**

**నిజామాబాద్,ఏప్రిల్12(ప్రజా జ్యోతి):**
తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్న వేళ దళారులు వారిని మోసం చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం కనిపిస్తుంది. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఇటీవల జనగామ ఘటనలో విషయాలు బయటకు పొక్కినా ఏటా జరిగే తంతు ఇదే. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజ నం ఉం
జొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఇప్పటికే జొన్న పంట చేతికి వచ్చినా.. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. మిగతా 2లో..

## ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరణ ప్రక్రియను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై శు క్రవారం రాత్రి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ధాన్యం సేకరణ తీరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు, గతేడాది ఇదే సమయానికి ఎంత మేరకు సేకరణ జరిగింది తదితర అంశాలను పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఏ ఒక్క కేంద్రంలోనూ ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందులు ఏర్పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు (ప్యాడి క్లీనర్లు), గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లులు చెల్లించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులు నెలకొన్నాయనే ఫిర్యాదులకు ఆస్కారం ఉండకుండా చిత్తశు ద్ధితో పని చేయాలని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

### - కార్పొరేటర్ స్రవంతి రెడ్డి



ముప్కాల్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ది ప్రజల ప్రభుత్వం అని సామాన్యుల కోసం ప్రతి పథకం రూపొందించ బడిందని నిజామాబాద్ కార్పొరేటర్ స్రవంతి రెడ్డి అన్నారు. ప్రతి పథకాన్ని ఆమె క్లుప్తంగా వివరించారు. ఇతర పార్టీలు చేసేవి, చెప్పేవి అన్ని అబద్దాలని దేశం కోసం ఒకే ఒక్కడు కష్టపడుతున్నారని వారికి చేయూతనిచ్చే అవకాశం ఏదైనా ఉందంటే అది ఒక్క ఓటేనని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు గడ్డం సంతోష్, ఎంపిటిసి నాయకులు నాయకుడు పద్మ, కిసాన్ కేత్ జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నర్సయ్య, ఎస్సి మండల మోర్చా అధ్యక్షులు కల్లు సామి, నర్సయ్య, లోక రాములు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### జిల్లా పశు వైద్యాధికారి జగన్నాథ్ చారి



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 12**
మండలంలోని గుంజిలీ గ్రామంలో మండల పశు వైద్యాధికారి కిరణ్ దేశ్ పాండే అధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు.జిల్లా పశువైద్యాధికారి అకస్మాత్తుగా గుంజిలీ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్బంగా జిల్లా పశు వైద్యాధికారి జగన్నాథ్ చారి మాట్లాడుతూ ఎండా కాలంలో పశు వుల యొక్క రక్షణ గురించి పశువుల యజమానులకు వివరించారు.344 పశువులకు శుక్రవారం ఈ వ్యాధి నివారణకు ఉచిత టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాడి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వీఎల్ఓ వినిత,గోపాలమిత్ర సుధీర్,జైల్ సింగ్ ,శ్రీను, మహేశ్వరి, పుష్ప, లక్ష్మి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో ఈతకు వెళ్లి మృతి చెందిన పంజాబ్ రాష్టానికి చెందిన వ్యక్తి

**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 12 :**
మండల కేంద్రంలోని గుమ్మిరాల గ్రామంలో ఈతకు వెళ్లి అనుకోకుండా ప్రమాదవశాత్తు మృతి చెందిన హార్వెస్టర్ క్లీనర్... ఈ సందర్భంగా ఏర్గట్ల మండల ఎస్సై మచ్చందర్ రెడ్డి... తెలిపిన వివరాల ప్రకారం గుమ్మిరియల్ గ్రామంలో (హార్వెస్టర్) వరి కోత మిషన్ మీద పనిచేయడానికి వచ్చిన లావిప్రీత్ సింగ్ /తండ్రి జష్పాల్ సింగ్ పంజాబ్ రాష్టానికి సంబంధించిన వ్యక్తి అనుకోకుండా ప్రమాదవశాత్తు గుమ్మిరియాలు గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినారు. అనుమానస్పదగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లలో దళారుల పాత్ర

(మొదటిపేజీ తరువాయి..)
ఇప్పటికే శనగ పంట కొనుగోళ్లను అర్ధాంతరంగానే నిలిపివేయడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని,అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## కానూరు జీవితం ప్రజా కళాకారులకు ఆదర్శం

**సిరికొండ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**



కానూరి వెంకటేశ్వరరావు జీవితం ప్రజా కళాకారులకు ఆదర్శమని అఖిలభారత రైతుకూలి సంఘం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పి .మార్క్స్ అన్నారు.కానూరు 9వ స్మారక సభ ను అరుణోదయ ఆధ్వర్యంలో శుక్రవారం సిరికొండ మండలములోని గడ్కోల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగామార్క్స్ మాట్లాడుతూ.... కళ కల కోసం కాదని, ప్రజల కోసమని,తమ జీవితం సాంస్కృతిక రంగానికి అంకితం చేసిన కానూరి స్ఫూర్తిని నేటి కళాకారులు కొనసాగించాలని ఆయన కోరారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ కానూరి రాసిన కళారూపాలు ఇప్పటికీ మర్చిపోలేనివని ఆయన తెలిపారు. శ్రమ నుండి పురుడు పోసుకున్న పాట శ్రామిక వర్గ విముక్తికి ఆయుధంగా మార్చడానికి కానూరి కృషి చేశారని ఆయన అన్నారు. సామాజిక మార్పులో కళాకారుల పాత్ర కీలకమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు నిమ్మల భూమేష్, కృష్ణ, రాములు, శివరాజ్,చిన్న గంగాధర్, అధ్యక్షుడు మల్కి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదెచెగా మొరం

# అక్రమ రావణ

(మొదటిపేజీ తరువాయి..)
అవసరం ఉండడంతో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.అక్రమ మొరం నిర్వాహకులు అధికారులను మచ్చిక చేసుకుని గుట్ట ప్రాంతాల నుండి మొరం తరలించి విక్రయిస్తూ లక్షలు గడిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోధన్ మండలం బేలాల్,ఉట్పల్లి గ్రామ శివారులల్లో నుండి అక్రమంగా అడ్డు అదుపు లేకుండా యథేచ్చగా టిప్పర్ ల సహాయంతో మొరం తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అక్రమ దందాను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ధన్ పాల్ లక్ష్మీభాయ్ అండ్ విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత మధ్యాహ్న భోజనం

**నిజామాబాద్ , ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి)**
ఇందూర్ నగరంలోని ఖాలీల్ వాడి లో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థులకు ధన్ పాల్ లక్ష్మీభాయ్ అండ్ విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం జరిగింది, ఈ సందర్బంగా ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అని, నిరుద్యోగులు అంత ఏకమై ఆనాడు తెలంగాణ వస్తే మన కొలువులు మనకు వస్తాయి అని కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపెట్టి, నిరుద్యోగులు ఉరితాళ్లకు ఎలాడాల్సిన పరిస్థితిని చూశామని , ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను



అమలు చేయాలనీ ఎన్నికల కోడ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పినట్టుగా ఉద్యోగ అవకాశలు సకాలంలో కల్పించాలని, నిరుద్యోగ భృతి 4000 వేలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు లేని పక్షంలో నిరుద్యోగుల తరుపున ఉద్యమం చేపడతాం అని పేర్కొన్నారు, పేద విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా సేవలాందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అని, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భారతదేశం యొక్క భవిష్యత్తు యువత చేతిలో ఉందని,గొప్ప ప్రయోజకులై తల్లితండ్రులకు, మన ఇందూర్ కీ మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, ఎల్లప్పుడూ తమ ట్రస్ట్, కేంద్రప్రభుత్వం బిజెపి పార్టీ అండగా ఉంటుందని, యువతలో నిరుద్యోగత తగ్గించడం కోసం తన వంతుగా ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తామని అన్నారు.వేసవి కాలంలో ఎండలు మండిపోతుండటంతో గ్రంథాలయంలో కూలర్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యేకి విన్నవించుకోగ వెంటనే ధన్ పాల్ స్పందిస్తూ గ్రంథాలయ అధికారికి మాట్లాడి కూలర్లు ఏర్పాటు చేయాలనీ ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ ఇల్లేందుల మమత ప్రభాకర్, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా కళలకు ప్రాణం పోసిన కానురు జీవితం ఆదర్శం



**బోధన్ ఎప్రెల్ 12(ప్రజా జ్యోతి )**
ప్రజా కళలకు ప్రాణం పోసిన కానూరు వెంకటేశ్వరరావు జీవితం కళాకారులకు ఆదర్శప్రాయమని అరుణోదయ జిల్లా కమిటీ సభ్యులు దాల్మల్కి పోశెట్టి అన్నారు. బోధన్ పట్టణంలో అరుణోదయ ఆధ్వర్యంలో 12 ఏప్రిల్ 2024న కానూరి స్మారక దినాన్ని పునస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సామాజిక మార్పులో కళాకారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. జీవితాంతం ప్రజా కళాకారుడిగా ఉండడం కత్తి మీది సాము లాంటిదని ఆయన తెలిపారు. అరుణోదయ వ్యవస్థాపకులు కానూరి స్ఫూర్తిని ఎదనిండా నింపుకొని ఈ దేశంలో శ్రమ దోపిడిలేని రాజ్యం కై ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అశోక్, సాయిలు, శ్రీనివాస్ ,లక్ష్మణ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ధాన్యం... ప్రమాదాలకు గురవుతున్న వైనం



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 :**
రోడ్డుపై ఇరువైపులా ధాన్యాన్ని ఆరబెడుతూ ఉండడంతో, నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్న వైనం చోటు చేసుకుంటుంది. రెంజల్ మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన పంట ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రోడ్డుపై ఇరువైపులా ధాన్యం పోస్తూ ఉండడంతో పాటు పట్టాలపై రాళ్లు ఇతర వాటి ఉంచడంతో ప్రయాణించే ప్రయాణికులకు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. గత రెండు సంవత్సరాల కిందట రోడ్డుపై దాన్యం పక్కన రాళ్లు ఉంచడంతో రాత్రి సమయంలో వెళ్లే ఓ కానిస్టేబుల్ ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసుకుంది. అలాగే గత సంవత్సరం కూడా మండలంలోని దూపల్లి గ్రామ శివారులో రోడ్డుపై రహదారి సరిగా లేకపోవడంతో రెండు బైకులు ఢీకొని ప్రమాదాలకు గురయ్యారు. ధాన్యం రోడ్డుకు ఒకవైపే ఉంటే ప్రయాణాలకు ఇబ్బంది కాదని ప్రమాదాలు జరగవని ప్రయాణికులు వాపోయారు. దీనిపై అధిక యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రమాద బాధితులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రెండు రోజుల జైలు శిక్ష

ఏర్గట్ల ప్రజాజ్యోతి 12 : మండల కేంద్రంలో వాహనాలు తనికి చేస్తున్న పోలీస్ సిబ్బందికి మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టుబడిన కోలా రాజేశ్ గౌడ్ తండ్రి లస్మ గౌడ్ గ్రామం ఏర్గట్ల మరియు బోదన్ కడ్ శ్రీనివాస్ తండ్రి సాయన్న గ్రామం నిర్మల్ వీరిని ఆర్మూర్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా జడ్జి రెండు రోజుల జైల్ శిక్ష విధించారు. అలాగే భూసానవేణి నర్సయ్య తండ్రి లస్మన్న గ్రామం బట్టాపూర్ మరియు విజయ్ దేష్ముక్ తండ్రి హన్మంత్ గ్రామం మెట్ పల్లి వీరికి 10,000/- రూపాయ జరిమానా విదించినారు. అని ఏర్గట్ల ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఎవరైనా వాహనాలు నడిపేటప్పుడు బండికి సంబంధించిన పేపర్లు, హెల్మెట్ ధరించి, మద్యం సేవించకుండా వాహనము నడపాలని అన్నారు. ఎవరైనా అతిక్రమించి వాహన నడిపించిన చో కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## యశోద హాస్పిటల్ లో కొత్త చికిత్స అందుబాటులోకి

### మీడియా సమావేశంలో డాక్టర్ గోపి కృష్ణ వెల్లడి..




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 12:**
ఓపెన్ హార్ట్ అవసరం లేకుండా ఐ వి ఎల్ కొత్త పద్ధతి ద్వారా ఐ వి యు ఎస్ సహకారంతో నిజామాబాద్ కు చెందిన పేషెంట్ కు అరుదైన చికిత్స అందించామనియశోద హాస్పిటల్ డాక్టర్ గోపి కృష్ణ అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. నేను నిజామాబాద్ లో గుండె వైద్య నిపుణులుగా ఎన్నో సేవలు అందించామని ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్, హైటెక్ సిటీ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలం, దమ్మన్నపేట్, అమీర్ నగర్ గ్రామానికి చెందిన గుగులావత్ నందు వయస్సు (49) అనే పేషెంట్ కు గత 10 సంవత్సరాల క్రిందట గుండెలో కవాటాలు మూసుకొనిపోగ హైదరాబాద్ లో బైపాస్ ఆపరేషన్ చేసి మైట్రల్ వాల్ ను అమర్చారని ప్రస్తుతం మరల నందు అనే పేషెంట్ కు చాతి నొప్పి, ఆయసం, గుండెదడ కలగడం వలన తిరిగి వైద్యులను సంప్రదించగా గుండెలో ఇంతకుముందు అమర్చిన. గ్రాఫ్ట్ లు మూసుకుపోవడం ప్రధాన గుండె రక్తనాళం కూడ మూసుకుపోయినట్లు గుర్తించారని చాలా మంది డాక్టర్లను సంప్రదించినా మళ్ళీ ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం అని చెప్పగా నందు పేషెంట్ యశోద హాస్పిటల్, హైటెక్ సిటీ నందు సంప్రదించారని అక్కడ సేవకు అందిస్తున్న నన్ను సంప్రదించగా అతనికి యశోద హాస్పిటల్, హైటెక్ సిటి బ్రాంచీలో ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం లేకుండా ఎల్ ఏం సి ఏ స్టంట్ ను ఐ వి ఎల్ , ఐ వి యు ఎస్ సహకారంతో అమర్చామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సిబ్బంది రాజీ రెడ్డి, మధు పాల్గొన్నారు.

## సీనియర్ ఇంటర్ జోన్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 12:**
జనవరి 12 నుండి 14 వరకు తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లాలో జరిగిన సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు మహిళల విభాగంలో లకావత్ రాణి, గూగులోత్ మమత మరియు పురుషుల విభాగంలో గుండా వినయ్ లు పాల్గొని రాష్ట్ర జట్లు విజయంలో కీలక పాత్ర పోషించిసౌత్ జోన్ ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికై గత వారం రోజులుగా సెలం, తమిళనాడు రాష్ట్రంలో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి సీనియర్ సౌత్ జోన్ తుది జట్టుకు ఎంపికై ఈనెల 13 నుండి 14 వరకు సెంట్ జాన్స్ మెట్రిక్ స్కూల్ క్రీడా మైదానం, అలకగపురం, సెలం, తమిళనాడు రాష్ట్రంలో జరుగుతున్న సీనియర్ ఇంటర్ జోన్ జాతీయ పోటీలలో పాల్గొంటున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ వి.ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సౌత్ జోన్ జట్టు తరపున జిల్లా క్రీడాకారులు జాతీయ ఇంటర్ జోన్ టోర్నమెంట్ లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దం లింగారెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీతరావు, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టి విద్యాసాగర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్ బాల్ సంఘం అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి లు మర్కంటి సుజాత, చిప్ప నవీన్ మరియు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ లు జెడి రాజ్ కుమార్, బి.పవన్ మరియు జిల్లా సంఘ సభ్యులు నల్లూరి లత, జ్యోష్ణ, స్వప్న ,మానస, భాగ్య మరియు జిల్లా కోచ్ లు ఈ నరేష్ మరియు వేముల మౌనిక అభినందించారు.

## సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యుడు మున్నాభాయ్ మరణానికి సంతాపం.

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 12:**




నిజామాబాద్ నగర సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు, బహుజన కాలనీ భూ పోరాట నాయకుడు మైనార్టీ ఉద్యమ నాయకుడు మున్నాభాయ్ ఈరోజు అనారోగ్యానికి గురై తుది శ్వాస వీడియో విడిచారని. ఆయన మరణం సిపిఎం పార్టీ ఉద్యమానికి, కాలనీ అభివృద్ధికి తీవ్ర నష్టం చేస్తుందని ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించిన జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు. పేద ప్రజల తరఫున బహుజన కాలనీలో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహణలో ముఖ్య భూమిక పోషించారని అనేక ప్రజా సమస్యలపై ఉద్యమంలో పాల్గొన్నారు ఆయన తెలిపారు. మున్నాభాయ్ అంత్యక్రియలలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నగర కార్యదర్శి పి.సూరి జిల్లా కమిటీ సభ్యులు సుజాత , విఘ్నే నగర కమిటీ సభ్యులు కటారి రాములు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడారిగా తలపిస్తున్న గోదావరి

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 :గోదావరి తెలంగాణలోకి నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద ప్రవేశిస్తుంది, ఇక్కడ మంజీర, హరిద్రా నదులు గోదావరిలో కలుస్తుంది. దీనిని త్రివేణి సంగమం అని పిలుస్తారు. గోదావరి నదిలో నీరు లేకపోవడంతో వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని మూగజీవుల కూడా తాగునీరు లేకపోవడంతో, గోదావరి ఎటు చూసిన ఇసుక దిబ్బలతోనే దర్శనమిస్తుంది. నిండుకుండ లాగా ఎప్పుడు కూడా దర్శనమిచ్చే గోదావరి జీవనది తడి ఆరిపోతుంది. రోజురోజుకు ఎడారిలాగా మారిపోతుంది.



## మతోన్మాదాన్ని ఎదిరించి, రాజ్యాంగాన్ని రక్షించాలని 18న జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయండి - వామపక్షాల పిలుపు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 12:
సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లాలోని వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించ వలసిన అవసరం ఎంతైనా ఉందని. ప్రజాస్వామ్యాన్ని చేసే పద్ధతుల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్ తదితర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కటంతో పాటు. ప్రజల్లో మత విద్వేషాలను రగిలించి తిరిగి మూడోసారి అధికారంలోకి తామే వస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపికి 370 పైగా స్థానాలు సాధించటంతో పాటు ఎన్డీఏకు 400 పైన స్థానాలు వస్తాయని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో మాట్లాడుతున్నారని. ఆయన విమర్శించారు. అందువల్ల ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మతోన్మాద శక్తులను నిలువరించాలని అందుకొరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 18న ప్రెస్ క్లబ్లో జిల్లా సదస్సును నిర్వహించాలని నిర్ణయించటం జరిగిందని ఈ సదస్సు ద్వారా మతోన్మాద ప్రమాదాన్ని వామపక్ష పార్టీల కార్యకర్తలతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఉపయోగపడుతుం దని ఆయన అన్నారు. 18న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా సదస్సులు వామపక్ష పార్టీల కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, న్యూ డెమోక్రసీ నాయకులు శివకుమార్, ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, న్యూ డెమోక్రసీ నాయకులు గంగాధర్, రాజేశ్వర్, సిపిఐ నాయకులు ఓమయ్య, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

